

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 04-05-2023 సంపుటి : 04 సంచిక : 218 పేజీలు : 4 వెల : రూ 3-00

# శంకుస్థాపన చేశాం- మేమే ప్రారంభిస్తాం







విజయనగరం, మే 3, 2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ.4,592 కోట్ల వ్యయంతో భోగాపురంలో నిర్మించతలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయానికి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన జగన్ ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఉత్తరాంధ్రలో వచ్చి స్థిరపడేలా అభివృద్ధి జరగబోతోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు మూడేళ్లలో పూర్తై విమానాలు ఎగిరే పరిస్థితి వస్తుంది. ఇవాళ ఇక్కడ పునాది రాయి వేశాం.. మళ్లీ 2026లో మళ్లీ ఇక్కడికే వచ్చి ఇదే ప్రాజెక్టును ప్రారంభించబోతున్నాం. ప్రజల దీవెనలు ఉన్నంత వరకు ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఎవరూ ఏం చేయలేరన్నారు. భోగాపురంపై టీడీపీ హయాంలోనే ప్రక్రియ పూర్తై ఉంటే పనులు ఎందుకు సాగలేదని ప్రశ్నించారు జగన్. కోర్టుల్లో కేసులను పరిష్కరించుకుంటూ వచ్చామన్నారు. భూసేకరణ పూర్తి చేశామన్నారు. అన్ని అనుమతులు తీసుకొచ్చామని తెలిపారు. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ఈ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఇవన్నీ కాకుండానే ఎన్నికలకు రెండు మూడు నెలల ముందు మాత్రమే టెంకాయ కొట్టి వెళ్లిపోయారని చంద్రబాబును ఎద్దేవా చేశారు. మళ్లీ ఏ మాత్రం సిగ్గులేకుండా గతంలోనే శంకుస్థాపన చేశామని చెప్పుకోవడం దారుణమైన రాజకీయాలు ప్రపంచంలోనే ఎక్కడా ఉండబోవన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు జగన్. 24 నెలల నుంచి 30 నెలల్లోపే పూర్తి అవుతుందని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయానికి అనుమతులు మంజూరు చేసిన ప్రధానికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలను పునరావాస గ్రామాలకు తరలించామన్నారు. 80 కోట్లతో గేటెడ్ కమ్యూనిటీ తరహాలో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇవన్నీ నాలుగేళ్లలో పూర్తి చేసినట్టు తెలిపారు. అల్లూరి జన్మించిన పౌరుషాల గడ్డ ఉత్తరాంధ్ర కోసం ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఆయన పేరుతో ఓ జిల్లా ఏర్పాటు చేశామన్నారు. ఆరు జిల్లాలుగా చేసి కలెక్టర్లను నియమించామన్నారు. ఉత్తారంధ్రలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను నిర్మించామన్నారు. త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. దశాబ్దాలుగా ఈ సమస్య ఉన్నా ఏ ఒక్కరూ చిత్తశుద్ధి చూపలేదన్నారు. ఆ సమస్య లేకుండా చేయాలని... ఇచ్ఛాపురం, పలాసకు హిరమండలం నుంచి తాగునీరు సరఫరా చేయబోతున్నామన్నారు. 700 కోట్ల రూపాయలతో చేపట్టే పైప్ లైన్ ప్రాజెక్టును ఈ జూన్‌లో శ్రీకాకుళం ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు బాగా చదవాలని ఆలోచించి... కురుపాం ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ, పాడేరులో ట్రైబల్ మెడికల్ కాలేజీ పనులు చేపట్టాం. పార్వతీపురంలో మరో మెడికల్ కాలేజీ పనులు, నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ పనులు వేగంగా సాగుతున్నాయి. విజయనగరం మెడికల్ కాలేజీ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీలు, ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ కడుతున్నామన్నారు. ఈ మధ్య కాలంలోనే మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేశామన్నారు. మరో మూడేళ్లలోనే అది పూర్తి కానుందన్నారు. ఇవాళ భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపన చేశామన్నారు. ఆరులైన్ల రహదారి కోసం మరో నాలుగు నెలల్లో శంకుస్థాపన చేస్తున్నట్టు చెప్పారు. వీటన్నింటికి మించి పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సెప్టెంబర్ నుంచి విశాఖలోనే కాపురం ఉండబోతున్నట్టు చెప్పారు జగన్. రాష్ట్రంలో ఏ ప్రాంతం తీసుకున్న ఏ గ్రామం తీసుకున్నా కూడా ఏ ఇంటిని తీసుకున్నా, ఏ కుటుంబాన్ని తీసుకున్నా కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. పేదలకు మంచి జరగాలని, పేద మధ్య తరగతి వర్గాలకు అండగా నిలబడాలని అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. ఈ 47 నెలల కాలంలో 2 లక్షల 10వేల కోట్ల రూపాయలు నేరుగా బటన్ నొక్కుతుంటే మహిళల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. గతాన్ని ఇప్పటికీ మధ్య తేడా గమనించాలని కోరారు జగన్. ఈ రాష్ట్రంలోని కోటీ యాభై లక్షల కుటుంబాలను పరామర్శించి ఈ పథకాలు అందాయా అని అడగ?గలను అన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓటు వేసిన వారిని కూడా అదే ఆప్యాయతతో అడగ?గలను అన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలన కంటే మంచి జరిగిందని భావిస్తేనే తోడుగా నిలబడాలని నిజాయితీగా అడగ్గలుగుతున్నామన్నారు. ఏ సమాజిక వర్గాన్ని తీసుకున్నా ఇదే మాటను అడుగుతున్నాం. బడులకు వెళ్లే చిన్నారులను, మహిళలను, ముసలి వాళ్లను కూడా అదే అడుగుతున్నాం అన్నారు. తోడుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.మేనిఫెస్టో అంటే బుక్‌లు కొట్టి ఎన్నికల తర్వాత చెత్త బుట్టలో వేసే విధానం కాదన్నారు. 98.5 శాతం మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేసి ఓ మతగ్రంథంగా భావించాం కాబట్టే తోడుగా నిలబడండీ అని చెప్పి అడుగుతున్నామన్నారు. ఇదే మాటను చంద్రబాబు అడగ్గలరా అని ప్రశ్నించారు. ప్రజలకు మొహం చూపించగలరా అని నిలదీశారు. 1995లో అధికారం కోసం మామను వెన్నుపోటు పొడిచి... ఇదే చంద్రబాబు వల్ల ఈ 28 ఏళ్లలో మీ కుటుంబానికి జరిగిన మంచి ఏంటో చెప్పడానికి ఏమీ లేదన్నారు. 2019లో వచ్చిన జగన్ సీఎం అయ్యాక మీ కుటుంబానికి జరిగిన మంచి ఏంటో చెప్పగలుగుతున్నారన్నారు.

# ప్రధానితో ఏపీ నేతలుభేటీ

విజయవాడ, మే 3, ఆంధ్రప్రదేశ్ కు రండి అంటూ ప్రధాని నరేంద్ర మోదీని భారతీయ జనతా పార్టీ నేతలు ఆహ్వానించారు. కర్ణాటక ఎన్నికల తరువాత రాష్ట్ర పర్యటనకు రావాలని కోరినట్లుగా పార్టీ నేతలు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు రండీ... ప్రధానిని ఆహ్వానించిన బీజేపీ నేతలు...కర్ణాటక ఎన్నికలపై బీజేపి ప్రత్యేక దృష్టి సారిచింది. దీంతో ఇప్పుడు ఆ పార్టీ నేతలంతా కర్ణాటక ఎన్నికల పైనే ప్రత్యేకంగా పని చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో తెలుగు ఓటర్లు సైతం అధికంగా ఉండటంతో భారతీయ జనతా పార్టీకి చెందిన ఆంధ్రప్రదేశ్ నేతలు కర్ణాటక రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ కు చెందిన నాయకులు కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీని కలిశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. కర్ణాటక ఎన్నికలు ముగిశాక ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించిట్లు విష్ణువర్ధన్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాలని, అభివృద్ధి పనులను ప్రారంభించాలని ప్రధాని మోదీని బెంగళూరులో నేరుగా కలసి కోరామని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.కర్ణాటక ఎన్నికల్లో కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు.. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల పర్యటన వ్యవహారాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో ఉన్న మోదీకి కలిసినట్లు చెప్పారు. మోదీ మన్ కీ బాత్ వందో ఎపిసోడ్ పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షాలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు కూడా కేంద్ర నిధులతో రాష్ట్రంలో చాలా వరకు అమలవుతున్నందున, ఏపీలో పర్యటించాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అన్ని విషయాలపై స్పష్టమైన అవగాహన ఉందని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోదీ సభలకు విశేషమైన స్పందన వచ్చిందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎక్కడ చూసినా మోదీ నామస్మరణే వినిపిస్తోందని బీజేపీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా కర్నాటకలో బీజేపి ప్రభుత్వం తిరిగి వస్తుందని ఆ పార్టి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. క్షణం తీరిక లేకుండా, మోదీ ప్రత్యేక శ్రద్ధతో.. ఎన్నికల ప్రచారంతోనేటితరం యువ నేతలకు ఎంతో స్ఫూర్తి పొందుతున్నారని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో పనిచేస్తున్న నేతలందరికీ మోదీ పర్యటన, పార్టీ వ్యవహారాలు ఓ పాఠం లాంటివని, ప్రజలకు ఎలా భరోసా ఇవ్వాలి. చేసిన అభివృద్ధి వివరించి ప్రజల నమ్మకాన్ని ఎలా చూరగొనాలి.. అనే విషయాలను మోడీ నుంచి నేర్చుకున్నామని పార్టీ నేతలు అంటున్నారు. నమ్మకాన్ని మోదీ సభలకు వస్తున్న స్పందనతో అర్థం అవుతుందని చెబుతున్నారు.కర్ణాటక ఎన్నికల తరువాత జరిగే తెలంగాణ రాష్ట్ర ఎన్నికలపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. పనిలో పనిగా ఇప్పటికే ఎన్నికల ఫీవర్ పెరిగిపోవటంతో, ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు పై బీజేపీ ఫోకస్ చేయాలని భావిస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ లో ప్రధాని మోదీ పర్యటించినప్పటికీ అది కేవలం అధికారిక పర్యటన మాత్రమే కావటంతో, పార్టీ శ్రేణులకు అంతగా టచ్ లోకి వెళ్ళలేని పరిస్దితి ఏర్పడింది.

# ఎపిలో జగన్ రివర్స్ పాలన



**రివర్స్‌లో స్పీడ్‌గా వెళుతున్న సిఎం**

**అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది**

**వ్యవస్థలన్నీ పతనావస్థకు చేరుకున్నాయి**

**టిడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం**

అమరావతి,మే3: ఏపీలో రివర్స్ పాలన జరుగుతోందని, రివర్స్ పాలనలో జగన్ గేర్లు మారుస్తూ రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. రివర్స్‌లో చాలా స్పీడుగా వెళ్తున్నారని, దీంతో వ్యవస్థలన్నీ పతనావస్థకు చేరాయని చంద్రబాబు నాయుడు విమర్శించారు. జగన్ పాలనా తీరుపై టిడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అసమర్థతతో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని, గతంలో తాము సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టుకున్నామని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీలో ఉండే వనరులు ఉపయోగించుకుని ముందుకు వెళ్లామని, ఏపీకి వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, సముద్రాన్ని వినియోగించు అనేక దేశాలతో వ్యాపారం చేయచ్చని చంద్రబాబు తెలిపారు. ఏపీని 2021లోగా నెంబర్ వన్ చేయాలని ప్రణాళిక వేసుకున్నామని, 2016కే ఎఫ్‌డీఐలను ఆకర్షించే టాప్-3 రాష్ట్రాల్లో ఏపీ ఉందని, టీడీపీ హయాంలో సన్ రైజ్ ఏపీ పేరుతో ముందుకు వెళ్లామని చంద్రబాబు చెప్పారు. కృష్ణపట్నం నుంచి భావనపాడు వరకు పోర్టుల అభివృద్ధి చేపట్టామని, తమ హయాంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, విశాఖలో మూడు సార్లు సీఐఐ సదస్సులు పెట్టామని చంద్రబాబు వెల్లడించారు. యువత నిరాశకు లోనయ్యారని, పెట్టుబడులు రావడం లేదని మండిపడ్డారు. సన్ రైజ్ ఏపీ అనే పేరుతో ఏపీలో పెట్టుబడులని ఆకర్షించామని, గ్లోబల్ ఎడ్వాంటేజ్ తీసుకునే ప్రయత్నం చేశామన్నారు. పెట్టుబడుల కోసం శ్రమించామని, వివిధ రంగాల్లో ఏపీని నెంబర్-1గా నిలిపామన్నారు. పోర్టులను అనుసంధానం చేసుకుంటూ పోర్ట్ లెడ్ ఎకానమీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. జగన్ కన్నార్పకుండా అబద్దాలు చెబుతారని, భావనపాడు పోర్ట్ అంటే టీడీపీ గుర్తొస్తుందని మూలపాడు పోర్టు అని పేరు మార్చారని మండిపడ్డారు. హైదరాబాద్ కోసం రూపొందించిన విజన్ 2020 గురించి ఇప్పుడెవరైనా మాట్లాడితే వైసీపీ నేతలు చిర్రుబుర్రులాడుతున్నారని చంద్రబాబు విమర్శించారు.అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు అండగా నిలవడంలో ఏపీ సీఎం జగన్ రెడ్డి విఫలమయ్యారని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీ ఎంసెట్ కు భారీగా దరఖాస్తులు

విజయవాడ, మే3, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఏపీ ఈఏపీ సెట్?2023కు భారీగా దరఖాస్తులు అందాయి. ఎటువంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 15వ తేదీ నాటికే గత ఏడాది వచ్చిన దరఖాస్తుల సంఖ్యకు మించి దరఖాస్తులు వచ్చాయి. ఈ క్రమంలో మే 2 (మంగళవారం) నాటికి దరఖాస్తుల సంఖ్య 3,37,500కు చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి 12 శాతం మేర అధికంగా దరఖాస్తులు పెరిగినట్లు ఉన్నత విద్యామండలి వర్గాలు పేర్కొంటున్నాయి. ఈఏపీ సెట్ ఇంజనీరింగ్ స్ట్రీమ్‌తో పాటు అగ్రికల్చర్ స్ట్రీమ్‌లోనూ దరఖాస్తులు ఇబ్బడిముబ్బడిగా దాఖలయ్యాయి. గత ఏడాది రూ.10 వేల అపరాధ రుసుంతో చివరి గడువు నాటికి మొత్తం దరఖాస్తులు 2.90 లక్షల వరకు మాత్రమే అందాయి. బీఎస్సీ నర్సింగ్ సీట్లను కూడా 2023?24 విద్యాసంవత్సరం నుంచి ఈఏపీ సెట్ ర్యాంకుల ఆధారంగా భర్తీ చేయనున్నారు. దీంతో ఈఏపీ సెట్‌కు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.కాగా రూ.1000ల ఆలస్య రుసుముతో ఈ నెల 5వ తేదీ వరకు గడువు ఉండగా, రూ.5 వేల ఆలస్య రుసుముతో మే 12 వరకు, రూ.10 వేల ఆలస్య రుసుముతో మే 14 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఆఖరి రోజు వరకు వేచిచూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవల్సిందిగా అధికారులు సూచిస్తున్నారు.మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోజుకు రెండు సెషన్ల చొప్పున మొత్తం 8 సెషన్లలో ఈఏపీ సెట్ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని తొలుత అధికారులు భావించినా దరఖాస్తుల సంఖ్య పెరగడంతో పరీక్ష రాసేందుకు ఏర్పాటైన కంప్యూటర్ల సంఖ్యకు తగ్గట్టుగా విద్యార్థులను సర్దుబాటు చేసినా ఇంకా అదనంగా వేలాది మంది అభ్యర్థులు మిగిలి ఉంటున్నారు. ఈ తరుణంలో పరీక్షలను మరో రోజుకు కూడా పొడిగిస్తూ ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది.

# చంద్రబాబు ప్రభుత్వ అవకతవకలపై సిట్

**హైకోర్టు స్టేను తోసి పుచ్చిన సుప్రీం ధర్మాసనం**

**విచారణ జరుపుకోవచ్చని ఏపి ప్రభుత్వానికి సూచన**

న్యూఢిల్లీ,మే3 : సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయిడు ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు కోసం ఏపీ ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన సిట్‌కు లైన్ క్లియర్ అయింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన స్టేను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. జస్టిస్ ఎం. ఆర్. షా నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అమరావతి భూ కుంభకోణం సహా భారీ ప్రాజెక్టులలో అవకతవకలు జరిగినట్లుగా ఏపీ ప్రభుత్వం గుర్తించి సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. అయితే సిట్ నియామకంపై టీడీపీ నేతలు ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఆ స్టేను సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం..ఆ స్టేను ఎత్తివేసింది. ప్రభుత్వ విధాన నిర్ణయాలలో



ప్రజాధనం దుర్వినియోగం, వృధా, దురుద్దేశం తదితర అంశాలపై దర్యాప్తు చేస్తే తప్పేంటని విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ప్రాథమిక దశలోనే దర్యాప్తును అడ్డుకోవడం సమంజసం కాదని, ఈడీ దర్యాప్తునకు సైతం ఏపీ ప్రభుత్వం పంపేందుకు సిద్ధమైన ఈ కేసులో స్టే అవసరం లేదని పేర్కొంది. దీంతో సిట్ దర్యాప్తుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయ్యింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ 'సిట్'పై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. సిట్‌పై స్టే విధిస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసును మెరిట్ ప్రాతిపదికన విచారించి తుది నిర్ణయాన్ని వెలువరించాలని హైకోర్టుకు సుప్రీం సూచించింది. హైకోర్టు ఈ కేసు అపరిపక్వ స్థాయిలో జోక్యం చేసుకొని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని సుప్రీంకోర్టు పేర్కొంది.

# కోడుమూరులో నారా లోకేష్ యువగళం

కర్నూలు కర్నూలు జిల్లా కోడుమూరు నారా లోకేష్ యువగళం పాదయాత్ర బుధవారం కొనసాగింది రోడ్డు కి ఇరువైపులా లోకేష్ ని కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. తనని కలవడానికి వచ్చిన యువత, మహిళలు, వృద్దులను లోకేష్ కలిసి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పన్నులు విపరీతంగా పెంచేశారు. చెత్త పన్ను కట్టాలని వేధిస్తున్నారు. కట్టకపోతే ఇంట్లో ఎదైనా సంక్షేమ కార్యక్రమం వస్తే అందులో కట్ చేసుకుంటున్నారు అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన



వెంటనే పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని ఆయన అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాకి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

గురువారం 04-05-2023

## నొప్పి లేని మరణశిక్షకు అడుగులు

దేశంలో మరణశిక్ష అమలుకు అనుసరిస్తున్న ఉరితీసే విధానాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయింది. ఈ క్రమంలోనే ఈ విధానాన్ని పరిశీలించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలపింది. దీనిపై చర్చలు జరుగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్. వెంకట రమణి సుప్రీం కోర్టుకు వెల్లడించారు. అలాగే మరణశిక్ష పడిన ఖైదీలను ఉరితీసే విధానం సరైనదేనా, ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులు ఉన్నాయా అనే అంశాల పరిశీలనకు నిపుణుల కమిటీ ఏర్పాటు అవసరం అని సుప్రీం కోర్టు సలహా ఇచ్చింది. దీన్ని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. అయితే ప్రతిపాదిత ప్యానెలలో సభ్యులను ఎంపిక చేసేందుకు కొన్ని ప్రక్రియలు ఉంటాయి. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఇందుకు అంగీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ధర్మాసనం.. ఈ కేసులో తదుపరి విచారణ తేదీని వేసవి సెలవుల తర్వాత ప్రకటిస్తామని స్పష్టం చేసింది. నొప్పి, బాధ లేకుండా మరణించే మార్గాలను అన్వేషించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు అంగీకరిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ విషయాన్ని సుప్రీం కోర్టుకుతెలియచేసింది. మరణశిక్ష వేసే సమయంలో ఎలాంటి పద్ధతులను పాటించాలి? అనే దానిపై సరికొత్త మార్గాలను సూచించడం ఆ కమిటీ లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో మరణశిక్షను ఎలా అమలు చేస్తున్నారు? బాధకరమైన పద్ధతులకు భిన్నంగా ఉరిశిక్షను ఎలా అమలు చేయాలి? అనే దానిపై కమిటీ అధ్యయనం చేస్తుంది. మరణశిక్ష పద్ధతులను పరిశీలించడానికి సుప్రీం కోర్టు ఒక ప్యానెల్ ఏర్పాటు చేయనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కుతో పాటు శిక్షించబడిన ఖైదీని గౌరవప్రదంగా ఉరితీసే హక్కు కూడా ఉంది. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ తక్కువ బాధాకరంగా ఉండేలా మరణశిక్ష వేయాలని పిటిషనర్ వాదించారు. భారతదేశంలో మరణశిక్ష అమలు విషయంలో తక్కువ బాధాకరమైన పద్ధతులను పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని కేంద్రం మంగళవారం సుప్రీంకోర్టుకుతెలిపింది. ఉరి ద్వారా మరణశిక్షనుఅమలు చేయడంలోని లోతుపాతులను తెలుసుకోవడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి తెలిపారు. నిపుణుల కమిటీ సభ్యులపై ప్రభుత్వం ఆలోచిస్తోందని, వీలైనంత త్వరగా కమిటీని ఏర్పాటు చేస్తామని ఏజీ ధర్మాసనానికి తెలియచేశారు. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన ధర్మాసనం విచారణను జూలైకి వాయిదా వేసింది. న్యాయవాది రిషి మల్హోత్రా వ్యక్తిగత హోదాలో ఈ పిటిషన్‌ను ఆయన దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు)ని సూచిస్తుందని, శిక్షించబడిన ఖైదీని గౌరవప్రదంగా ఉరితీసే హక్కును కూడా కలిగి ఉందని వాదించించారు. తద్వారా మరణం తక్కువ బాధాకరంగా మారుతుందని తెలిపారు. ప్రస్తుతం 60 దేశాల్లో ఉరి వేసుకుని మరణించే పద్ధతి ప్రబలంగా ఉంది. మరణశిక్ష విధించే ఇతర పద్ధతుల్లో ప్రాణాంతక ఇంజక్షన్, ఫైరింగ్ స్క్వాడ్ లేదా ఎలక్ట్రిక్ చైర్ ఉన్నాయి. ఉరిని రద్దు చేసి, దానికి బదులుగా విద్యుదాఘాతం, ఫైరింగ్ స్క్వాడ్ లేదా ప్రాణాంతక ఇంజక్షన్‌తో మరణశిక్షను అమలు చేయడానికి ఇష్టపడే పద్ధతిలో దేశాల సంఖ్య గణనీయంగా పెరిగిందని సుప్రీంకు వివరించారు. గౌరవప్రదంగా చనిపోవడం జీవించే హక్కులో ఒక భాగమని, ప్రస్తుతం అమలులో ఉన్న ఉరితీసే విధానం సుదీర్ఘమైన బాధను కలిగిస్తోందని పిటిషన్‌లో పేర్కొంది. ఉరిశిక్షను వీలైనంత త్వరగా సరళంగా, ఖైదీకి భయాందోళన లేకుండా ఉండాలని కూడా విజ్ఞప్తి చేసింది. న్యాయవాది రిషి మల్హోత్ర.. మరణశిక్ష అమలులో ఉరితీసే పద్ధతికి ఉన్న రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అమెరికాలో ప్రాణాంతకమైన ఇంజక్షన్ ద్వారా మరణ శిక్ష అమలు చేస్తుండగా.. మన దేశంలో ఉరిశిక్ష విధానం అనుసరిస్తున్నారు. అయితే దాంతో పోలిస్తే ఉరితీత అనేది చాలా క్రూరమైన, దారుమైన విధానం అని రిషి మల్హోత్ర పిటిషన్ లో పేర్కొన్నారు. అయితే దీనిపై ఈ ఏడాది మార్చి నెలలో సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఉరిశిక్ష అమలుకు మానవీయ పద్ధతుల్లో ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే అంశాలను పరిశీలించడానికి మరింత అంతర్లీన సమాచారం అవసరం అని కేంద్రానికి సూచించింది. దీనిపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది

# గుడివాడలో రంజుగా రాజకీయం

విజయవాడ, మే 3, గుడివాడ రాజకీయం ఆసక్తికరంగా మారింది. తెలుగు దేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మధ్య పోటాపోటీగా రాజకీయం నడుస్తుంది ఇక్కడ. అలాంటి సమయంలో కేశినేని నాని, వంగవీటి రాధా ఫొటోలతో వెలసిన ఫ్లెక్సీలు కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. కేశినేని నాని, వంగవీటి రాధా ఫొటోలతో ఉన్న బ్యానర్లు గుడివాడ రాజకీయాన్ని మరింత పీక్స్‌కు తీసుకెళ్లాయి. రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. స్థానిక తెలుగు దేశం నేత జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వంగవీటి రాధా, కేశినేని ఫోటోలు కూడా ముద్రించారు. వీరితోపాటుగా ప్రస్తుత తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు ఫొటోలు కూడా ఉన్నాయి. ఇప్పటికే రాధా రావి యూత్ అంటూ వంగవీటి రాధాతో సాహిత్యంగా ఉంటూ వస్తున్న రావి వెంకటేశ్వరరావు... ఇటీవలే వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఆ కార్యక్రమానికి రాధాతో కలిసి పాల్గొనడం తెలిసిందే. ఈసారి ఆ జోడీకి విజయవాడ ఎంపీ కేశినేని నాని యాడ్ అయ్యారు. ఈ ముగ్గురి మధ్య ఉన్న సంబంధాలపై ఇప్పుడు హాట్ హాట్ చర్చ నడుస్తోంది. బెజవాడలో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు పర్యటనకు వచ్చిన సమయంలో మొదటి రోజు కేశినేని నాని ముఖం కూడా చూపించ లేదు. చంద్రబాబు విజయవాడలో పర్యటిస్తుంటే కేశినేని నాని పార్లమెంట్ పరిధిలో ఉండి కూడా వేరొక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వ్యవహారం తీవ్ర స్థాయిలో చర్చకు కూడా దారి తీసింది. రెండో రోజు చంద్రబాబుతో కలసి కేశినేని నాని పర్యటించారు. ఎన్టీఆర్ జిల్లా పర్యటనకు డుమ్మా కొట్టిన నాని ఆ తరువాత కృష్ణా జిల్లా, ఏలూరు జిల్లాల పర్యటనలో చంద్రబాబు వెంటే ఉన్నారు. తర్వాత పార్టీ నాయకులు దీన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు తాజాగా గుడివాడ నియోజకవర్గంలో కేశినేని నాని ఫొటోలు తెలుగు దేశం పార్టీ కార్యక్రమాల బ్యానర్లపై ప్రదర్శించటం ఆ పక్కనే వంగవీటి రాధా ఫొటోలు కూడా ఉండటంపై ఏం జరుగుతుందనే ఆసక్తి రాజకీయంగా వ్యక్తం అవుతున్నాయి. గుడివాడపై తెలుగు దేశం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందనే విషయం అందరికీ తెలిసిందే. ఇది ఇప్పటికే రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. ఎట్టి పరిస్థితుల్లో గుడివాడలో కొడాలి నానిని ఓడించటంమే టార్గెట్‌గా తెలుగు దేశం వ్యూహాలు రచిస్తోంది. అందులో భాగంగానే ఇప్పుడు వంగవీటి రాధా, కేశినేని నానిని రంగంలోకి దింపారేమో అనే చర్చ నడుస్తోంది. వంగవీటి రాధా కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావటం, ఆ వర్గం ఓట్లు గుడివాడలో కీలకం కానుందని టీడీపీ ప్లాన్. అందుకే వంగవీటి బ్రాండ్ గుడివాడలో వర్కవుట్ అవుతుందని స్కెచ్ వేస్తోంది. దీనికి తోడుగా కేశినేని నాని వంటి కీలక నాయకుడు గుడివాడ నియోజకవర్గంపై ఫోకస్ పెడితే పార్టీ మరింతగా పుంజుకోవటం ఖాయమంటున్నారు. ఇలా చేస్తే ఎన్నికల్లో విజయం సాధించటం కష్టం కాదని తెలుగు దేశం భావిస్తోందని అంటున్నారు. గుడివాడ, గన్నవరంతోపాటుగా విజయవాడ తూర్పు నియోజకవర్గాలపై స్పెషల్ కాన్సెంట్రేషన్ పెట్టిందని తెలుగు దేశం పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. ఆ మూడు నియోజకవర్గాలకు చెందిన బాధ్యతలను కూడా కేశినేని నానికి అప్పగిచారనే ప్రచారం జరుగుతుంది. కేశినేని నాని పర్యటనలు వేస్తున్న అడుగులు కూడా ఆ ప్రచారాన్ని నిజం అనేలా ఉన్నాయి అంటున్నారు స్థానిక నాయకులు.

# రీజనల్ కో ఆర్డినేటర్ పదవికి సెలవు

ఒంగోలు, మే 3, వైఎస్ఆర్‌సీపీలో బాలినేని శ్రీనివాసరెడ్డి వివాదానికి ముగింపు లభించినట్లయింది. రీజినల్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతల నుంచి వైదొలగాలని బాలినేని శ్రీనివాసరెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ?యన క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల ఏడాది కావడంతో సొంత నియోజకవర్గం పై దృష్టి పెట్టాల్సి వస్తుందని అందుకే తాను రీజినల్ కోఆర్డినేటర్ పదవి నుంచి వైదొలిగానని స్పష్టం చేశారు. రీజినల్ కోఆర్డినేటర్ బాధ్యతల నుంచి తప్పుకోవడానికి గల ఇతర కారణాలను కూడా సీఎం జగన్ కు బాలినేని వివరించారు. ఆరోగ్యం కూడా సహకరించడం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో జిల్లాలో జిల్లాలో ప్రోటోకాల్ ఇష్యూ ను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. జిల్లాలో బాలినేని గౌరవానికి భంగం కలగకుండా చూస్తానని సీఎం హామీ ఇచ్చారు. సీనియర్ నేతగా జిల్లాలో ఇతర నియోజకవర్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమస్యలున్న నియోజకవర్గాల నాయకులను సమన్వయం చేయాలని సూచించినట్లు?గ తెలుస్తోంది. ముఖ్యమంత్రి మాటలను బట్టి ప్రకాశం జిల్లా బాధ్యతలను సీఎం జగన్ ... బాలినేని శ్రీనివాసరెడ్డికి అప్పగించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇప్పటికే ప్రకాశం జిల్లాలో వైవీ సుబ్బారెడ్డి ఆధిపత్యం ఉంది. ఆయన చెప్పిన మాటనే అందరూ వింటున్నారు. అదే సమయంలో మరో మంత్రి ఆదిమూలం సురేష్ కూడా పెత్తనం చేస్తున్నారుజఇప్పుడు తాను నియోజకవర్గాల్లో సమన్వయం చేసుకునే ప్రయత్నం చేస్తే వీరు ఊరుకోరని.. అధికారులు కూడా సహకరించరని బాలినేని భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇతర నేతల్ని కట్టడి చేసితనకు అధికారం ఇస్తే సమన్వయం చేసుకుంటాననని బాలినేని భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త పదవికి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారుతున్నట్లు కనిపించడంతోనే సీఎం జగన్ పిలిచారని ఆయన వర్గీయులుభావిస్తున్నారు. మంత్రి పదవి ఇవ్వలేదన్న కారణంతో అలిగిన బాలినేనిని పార్టీ పెద్దలు సముదాయించి సీఎం జగన్‌తో మాట్లాడించి శాంతింపజేశారు. ఇప్పుడు ఆయన తన ప్రాంతీయ సమన్వయకర్త పదవికి అనూహ్యంగా రాజీనామా చేసి మరోమారు వార్తల్లోకెక్కారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతోపాటు ఇరుగుపొరుగు జిల్లాల్లో ఆయనకు మంచిపట్టు ఉంది. దీంతో ఆయన్ను బుజ్జగించి శాంతింపజేసేందుకు అధిష్టాన పెద్దలు రంగంలోకి దిగారు. పార్టీ తరపునుండి ఇద్దరు పెద్దలు ఆయనతో మంతనాలు జరిపారు. రీజినల్ కోఆర్డినేటర్‌గా కొనసాగేందుకు విముఖత చూపారు. తాను పార్టీ కార్యక్రమాలకు దూరం కావటం లేదని.. కేవలం రీజనల్ కో ఆర్డినేటర్ బాధ్యతల నుండి మాత్రమే తప్పుకుంటున్నట్లు బాలినేని పార్టీ పెద్దలకు స్పష్టం చేశారు.

# పిఠాపురం నుంచి పవన్ పోటీ



కాకినాడ, మే 3, జమిందారులు పాలించిన పిఠాపురం సంస్థానంకు ఎంతో చారిత్ర ఉంది. కాకినాడకు 26 కిలోమీటర్లు దూరంలో ఉండే పిఠాపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలోనే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రతీ ఎన్నికల్లోనూ విభిన్న తీర్పునిచ్చే ఇక్కడి ఓటర్లు ఈ సారి ఏపార్టీకు జై కొడతారో అని ఆసక్తి నెలకొంది. పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాలు కలబోసిన ఈ నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గ ఓట్లు అత్యధికం. పిఠాపురం నియోజకవర్గంపై జనసేన అధినేత దృష్టి కూడా సారించడంతో ఒక్కసారిగా ఈ నియోజకవర్గంపై అన్ని పార్టీలు చూపు పడింది.. ఈ నియోజకవర్గ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది.. ఒక వేళ జనసేనాని గనుక ఇక్కడి నుంచి పోటీకు దిగితే వైసీపీ, టీడీపీ కూడా బలమైన అభ్యర్ధినే బరిలోకి దింపే అవకాశాలు లేకపోలేదు.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కాపులు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో పిఠాపురం, రాజోలు, అమలాపురం, కొత్తపేట నియోజకవర్గాలున్నాయి. అయితే ఇందులో జనసేనకు పట్టున్న నియోజకవర్గాలుగా పిఠాపురం, అమలాపురం, రాజోలు కనిపిస్తున్నాయి. ఇందులో పిఠాపురం మినహా అమలాపురం, రాజోలు రెండూ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలే. 2019 ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీచేసిన రెండు నియోజకవర్గాలు అంత అనుకూలం కాకపోవడంతో ప్రతికూల ఫలితాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సారి ఆ తప్పు జరక్కుండా ఉండేందుకు పిఠాపురంలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రతీ ఎన్నికల్లోనూ ఇక్కడి ఓటర్లు విభిన్నమైన తీర్పు నే ఇచ్చారు. 2004లో రాష్ట్ర మంతా కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మ్రోగిస్తే ఇక్కడ బీజేపీ తరపున పోటీచేసిన ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఎన్నికయ్యారు. ఆ తరువాత 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ప్రస్తుత కాకినాడ ఎంపీ వంగా గీత గెలుపొందారు. రాష్ట్ర విభజన తరువాత 2014 సార్వత్రిక ఎన్నికల్లో 2009లో టీడీపీ తర పున పోటీ చేసి ఓడిపోయిన ఎస్వీఎస్ఎన్ వర్మను కాదని పోతుల విశ్వం కు టీడీపీ టిక్కెట్టు ఇచ్చింది.. వైసీపీ తరపున ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబబాబు పోటీచేశారు. టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీలో దిగిన ఎస్వీఎస్ఎన్ వర్మ 47,080 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2019లో ఒకప్పుడు బీజేపీ తరపున పోటీచేసి ఎమ్మెల్యే అయిన పెండెం దొరబాబు వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీడీపీ, జనసేన పొత్తులు పెట్టుకోకుంటే ఇక్కడ 2009 సీన్ రిపీట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన ప్రస్తుత టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ మంచి పట్టున్న నాయకునిగా గుర్తింపు ఉంది. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా ప్రజల్లో ఉంటూ పట్టునిలుపుకుంటున్నారు. ప్రస్తుత జనసేన ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి కూడా నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాన్ గనుక పోటీచేస్తే వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు బాగానే పట్టు ఉన్నప్పటికీ ఆయన్ను వేరే నియో రాజకవర్గం పంపించి ఇక్కడ ఇదివరకు ప్రజారాజ్యం తరపున పోటీచేసి గెలుపొందిన కాకినాడ ఎంపీ వంగా గీతను రంగంలోకి దింపే అవకాశాలున్నాయని చర్చ జరుగుతోంది. గతంలో ఓసారి గెలుపును అందిపుచ్చుకున్న బీజేపీ కూడా అభ్యర్ధిని నిలిపే అవకాశాలు లేకపోలేందంటున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాలు ఎక్కువగా ఉన్న పిఠాపురంలో బీజేపీకు కూడా మంచి ఓటు బ్యాంకు ఉండడమే దీనికి కారణమని అంటున్నారు. ఒక వేళ టీడీపీ, జనసేన పొత్తులతో ఎన్నికలకు వస్తే ఈ సీటు జనసేన కే కేటాయించే అవకాశాలున్నాయని, టీడీపీ ఇంఛార్జి వర్మను మరో నియోజకవర్గానికి పంపే పరిస్థితులుంటాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# రెచ్చిపోతున్న దొంగలు



తిరుపతి, మే 3, రుపతి జిల్లాలో దొంగలు రెచ్చి పోతున్నారు. వేసవి కాలం వస్తేనే దొంగల బెడదతో ప్రజలు భయంతో వణికి పోతున్నారు. ఉక్కపోత భరించలేక ఇంటి ముందు, డాబా మీద కుటుంబం మొత్తం నిద్రపోతుంటే ఇంట్లో చొరబడి చోరీలు చేస్తుంటాయి కొన్ని ముఠాలు. ఒంటరిగా వ్యక్తులు ఉన్న ఇళ్ళతో పాటుగా, తాళాలు వేసిన ఇళ్ళను టార్గెట్ గా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా తాళాలు వేసిన మూడు ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు, ఉన్నదంతా దోచుకుని, అక్కడే దర్జాగా స్నానం చేసి మరి సొమ్ముతో ఉడాయించిన ఘటన తిరుపతి జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుపతి జిల్లా చంద్రగిరి కొత్తపేటలోని శ్రీశ్రీ నగర్ లో కాపురం ఉంటున్న ఈశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం అనంతపురంకు వెళ్లింది.. ఐతే పక్కా సమాచారంతో సోమవారం అర్థరాత్రి ఆమె ఇంటి తాళాలు పగులగొట్టి చోరబడిన దొంగలు, కబోర్డులో దాచి ఉంచిన నగలు దోచుకున్నారు. అలాగే విజయనగర్ కాలనీకి చెందిన సుమతి తాళాలు వేసుకుని మేడపై నిద్రిస్తుండగా, ఇంటి తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా సుమతి ఎదురుగా నివాసం ఉంటున్న మేఘన ఇంటికి తాళం వేసి తిరుపతికి వెళ్లింది. మేఘన ఇంట్లో కూడా చొరబడిన దొంగలు సొమ్ముతో పాటుగా, బంగారు నగలను దోచుకెళ్లారు. మంగళవారం ఉదయం ఇంటి తాళాలు బద్ధలుకొట్టి ఉండడాన్ని గమనించి, ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. ఐతే యజమాని ఫిర్యాదుతో సంఘటన స్థలంకు చేరుకున్న చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.. ఎంత నగదు, బంగారం చోరీ జరిగిందన్న అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో సంఘటన స్థలంలో క్లూస్ ని సేకరించారు.. మూడు ఇళ్ళల్లో దొంగతనాలు చేసిన దుండగులు శ్రీశ్రీనగర్ లో నివాసం ఉంటున్న ఈశ్వరి ఇంటి సమీపంలో స్నానం చేసి టవల్, సోప్ అక్కడి వదిలి వెళ్లారు..

# అంధకారంలో నరసాపురం ఆసుపత్రి

**చిన్నారులు, బాలింతలకు తీవ్ర అసౌకర్యం**

నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం అంధకారం నెలకొంది. ఆసుపత్రిలో విద్యుత్తు సరఫరా లైన్లు షార్టుసర్క్యూట్తో కాలిపోయాయి. దీంతో సాయంత్రం ఐదుగంటల సమయంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. స్పందించిన ఆసుపత్రి ఇన్చార్జి పర్యవేక్షకుడు కేఎస్ త్రిమూర్తులు, వైద్య సిబ్బంది జనరేటర్ విద్యుత్తు సరఫరాకు ప్రయత్నించారు. అయినా ఫలితంలేదు. ఆసుపత్రికి చెందిన ఎలక్ట్రిషియన్ వారానికి మూడ్రోజులు ఇక్కడ, మూడ్రోజులు తణుకులోని ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత మూడ్రోజలు ఆ ఉద్యోగి తణుకులో విధులు నిర్వహిస్తుండటంతో ఇక్కడ ఎవరూ లేరు. అధికారులు ప్రయివేటు వ్యక్తులతో మరమ్మతులు చేయించారు. దీనికి విద్యుత్తుశాఖ పట్టణ ఏ ఈ కె. ప్రభాకరరావు సిబ్బందితో కలిసి వచ్చి సహకారం అందించారు. రాత్రి పదిగంటల వరకూ విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ జరగలేదు. ఆసుపత్రిలో ఏడుగురు బాలింతలు, వారి చిన్నారులు, మరో 13మంది ఇన్పేషెంట్లు ఇక్కడ చికిత్స పొందుతున్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో పంకాలు తిరగక వీరిపైకి దోమలు దండెత్తాయి. ఆసుపత్రిలో వారు, వారి సహాయకులు, ఆసుపత్రిలో విధులు నిర్వర్తించిన వైద్యసిబ్బంది ఓ వైపు ఉక్కబోత.. మరోవైపు దోమలతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. రోజుల వయస్సున్న చిన్నారులు విలవిలాడటంతో వారి మాతృమూర్తులు విలవిల్లాడారు

# దేవినేని హౌస్ అరెస్టు

విజయవాడ తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. ఏపీ వ్యాప్తంగా నేడు రాస్తారోకోలకు కార్మికసంఘాల పిలుపు ఇచ్చిన నేపథ్యంలో అయనను హౌస్ అరెస్టు చేసారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. రాస్తారోకోలకు అనుమతి లేదంటూ పోలీసుల నోటీసులు ఇచ్చారు.

# కడప టూ తిరుమల... ఎలక్ట్రిక్ బస్సులు

కడప, మే 3, ఏపీఎస్ఆర్టీసీ కొత్తగా 12 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. వీటిని కడప నుంచి తిరుమల మార్గంలో నడపబోతున్నట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రోజు కడప డిపోలో ఈ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం 12 బస్సులను గాను 6 బస్సులు నాన్ స్టాప్ గా నడవబోతున్నాయి. మరో ఆరు బస్సులు అవసరాన్ని బట్టి తిరుగుతాయి. తెల్లవారు జాము 4.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. కడప నుంచి తిరుమలకు వెళ్లే పెద్దలకు అయితే రూ.340, పిల్లకు అయితే రూ.260 చొప్పున ఛార్జీలు వసూలు చేయనున్నారు. ఈ సందర్భంగానే ఛైర్మన్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని డిపోల్లో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇప్పటికే తిరుమల - తిరుపతి మధ్య 50 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. రేణిగుంట ఎయిర్ పోర్టు - తిరుమల మధ్య 14, తిరుపతి - మదనపల్లె మధ్య 12, తిరుపతి - నెల్లూరు మధ్య 12 బస్సులు నడపనున్నట్లు మల్లికార్జున్ రెడ్డి వివరించారు. నోట్ల రద్దు, కరోనా పరిస్థితుల తర్వాత దేశంలో డిజిటల్ పేమెంట్స్ వాడకం పెరిగింది. క్యాష్ లెస్ పేమెంట్స్ వైపు వినియోగదారులు మొగ్గుచూపుతున్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఆన్ లైన్ పేమెంట్స్ అమల్లోకి రావడంతో ఆ దిశగా ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. బస్సు ప్రయాణాల్లో నగదు, చిల్లర సమస్యలను పరిష్కరించేందుకు డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. యూనిఫైడ్ టిక్కెటింగ్ సొల్యూషన్ పేరిట డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే వంటి యూపీఐ పేమెంట్స్ ద్వారా బస్సు టికెట్‌ను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించింది. డిజిటల్ చెల్లింపుల విధానాన్ని మొదటిగా

విశాఖ జిల్లాలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. విశాఖ నగరం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే డీలక్స్, సూపర్ లగ్జరీ, గరుడ, అమరావతి సర్వీసుల్లో డిజిటల్ పేమెంట్స్ అమల్లోకి తీసుకొచ్చినట్లు ప్రకటించారు. త్వరలోనే విశాఖ జిల్లా వ్యాప్తంగా అన్ని బస్సుల్లో యూపీఐ పేమెంట్స్‌ను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తామని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల ఇచ్చేందుకు ప్రత్యేక రూపొందించిన టిమ్స్ పరికరాలు ఉపయోగిస్తున్నారు. త్వరలో వీటి స్థానంలో ఈ-పోస్ యంత్రాలను అందిస్తామని అధికారులు అంటున్నారు. విశాఖపట్నం జిల్లాకు 180 ఈ-పోస్ మిషన్లు అందించారు. వీటి వినియోగంపై ఇప్పటికే డ్రైవర్లు, కండక్టర్లకు తగిన శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతానికి బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ చేసేవారు 10 శాతంగా ఉండగా ఆ సంఖ్య క్రమంగా పెరుగుతోందని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.

# ఏపీలో కాంబో పొత్తులు..?

విజయవాడ, మే 3, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో కలిసి వెళ్లేందుకు జనసేన ఆసక్తి చూపుతోంది. ఆ విషయాన్ని నాదెండ్ల మనోహర్ చాలా స్పష్టంగా చెబుతున్నారు. మరి బీజేపీ పయనం ఎటు ? అనేది చర్చనీయాంశంగా మారింది. 2014 కూటమి మళ్లీ కలిసి పోటీ చేయాలని కొంత మంది బీజేపీ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. అయితే వీరిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్న లీకులు కూడా ఇస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు మోదీకి మద్దతుగా మాట్లాడుతున్నారు. కానీ ఎన్డీఏలో చేరిక గురించి మాత్రం ఏమీ చెప్పడం లేదు. ఏపీ రాజకీయాల్లో కొద్ది రోజులుగా చర్చనీయాంశంగా ఉన్నది పొత్తులే. టీడీపీ, జనసేన కలిస్తే రాజకీయాలు ఏకపక్షంగా మారిపోతాయన్న ఓ అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది. ఈ సమయంలో ఆ రెండు పార్టీలు కలుస్తాయా లేదా అన్నది సస్పెన్స్ గానే మారింది. దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయాలని వైఎస్ఆర్‌సీపీ వైపు నుంచి సవాళ్లు వస్తున్నాయి. ఆ పార్టీ నేతలు ఈ రెండు పార్టీలు కలవకుండా ఎంత చేయాలో అంతా చేస్తున్నారు. ఇలాంటి సమయంలో పొత్తుల దిశగా ఆ రెండు పార్టీలు అజుగులు వేస్తున్నాయి. 2019 ఎన్నికల తర్వాత ఇప్పటికే వివిధ సందర్భాల్లో 3 సార్లు చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటి అయ్యా రు. టీడీపీ,జనసేన కలిసి ముందుకు వెళ్తా యని ఇప్పటికే ఉన్న రాజకీయ వాతావరణంలో కనిపిస్తోంది. లోకేష్ పాద యాత్రలో జనసేన నేతలు కూడా పాల్గొని సంఘీభావం తెలుపుతున్నారు. ఇప్పుడు వీరితో బీజేపీ కలుస్తుందా లేదా అన్నదే కీలకంగా మారింది. టీడీపీ, జనసేనతో బీజేపీ కలుస్తుందా లేదా అన్నది ఇప్పటికీ సస్పెన్స్ గానే ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉంచేందుకు కలిసి రావాలని బిజెపి కూడా పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. కానీ అసలు బీజేపీ ఏమనుకుంటుందో మాత్రం క్లారిటీలేదు. ఏపీ బీజేపీ నేతలు మాత్రం రెండు రకాలుగా విడిపోయారు. ఓ వర్గం అసలు టీడీపీతో వెళ్లే ప్రశ్నే లేదని.. కుటుంబ, అవినీతి పార్టీలకు వ్యితరేకమంటోంది. జనసేనతో మాత్రమే కలిసి పోటీ చేస్తామని చెబుతోంది. అయితే మరో వర్గం మాత్రం టీడీపీతో పొత్తులుంటాయని బలంగా వాదిస్తోంది. మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. కానీ ఆయనపై హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేసిందని.. పొత్తుల గురించి ఎవరు మాట్లాడమన్నారని ప్రశ్నించారని బీజేపీ వర్గాలే లీక్ చేస్తున్నాయి.

బీజేపీకి ఏపీలో పెద్దగా బలం లేదు. ఒక్క శాతం ఓట్లు మాత్రమే వస్తున్నాయి. కలిసి వచ్చే ఓట్ల పరంగా చూసుకోవాలంటే బీజేపీతో కూటమి కట్టడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదు. కానీ బీజేపీతో పొత్తు వల్ల ఎన్నికలు సక్రమంగా జరగడంతో పాటు ఏపీలో అరాచకాలను తగ్గించవచ్చని అనుకుంటున్నారు. అందుకే బీజేపీని కలుపుకోవాలనుకుంటున్నారు. ఇప్పటి వరకు అయితే చంద్రబాబుతో సంబంధం లేకుండా కలిసి పోటీ చేద్దామని జనసేనకు బిజెపి ప్రతిపాదిస్తోంది. దీనివల్ల వైసిపికే లాభం జరుగతుందని జనసేన భావిస్తోంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వస్తే.. ఆ పార్టీ కలిసి వస్తే జనసేనతో లేకపోతే ఒంటరిగా పోటీ చేసే చాన్స్ ఉంది. ఒక వేళ కర్ణాటకలో ఫలితాలు వ్యతిరేకంగా వస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. ఎన్డీఏలోకి టీడీపీని ఆహ్వానించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# ఏపీ సర్కార్ నెక్ట్స్ స్టెప్ ఏంటీ

విజయవాడ, మే 3,ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ లో ఇక పై సిట్ కీలకం కాబోతొంది..ప్రతి పక్షాన్నికంట్రోల్ చేసేందుకు అదికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టి సిట్ అస్త్రాన్ని తెర మీదకు తెచ్చి,గత ప్రభుత్వ అవినీతిని వెలికి తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన పాలన, నిధులు దుర్వినియోగం, రాజదాని వ్యవహరాలు పై సిట్ ను ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీని పై తెలుగు దేశం హై కోర్ట్ ను ఆశ్రయించటంతో, న్యాయస్దానం స్టే విధించింది.దీన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడ సుప్రీ తలుపు తట్టింది.విచారణ అనంతరం సుప్రీం హై కోర్ట్ ఇచ్చిన స్టేను తొలగించింది. సిట్ తో విచారణ సమంజనమే అన్న అభిప్రాయాన్ని సుప్రీం వెలిబుచ్చింది.దీంతో వాట్ నెక్ట్స్ అనే అంశం ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ లో చర్చకు తెర తీసింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత తొలి సారిగా జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ఐదు సంవత్సరాల పాలన లో రాజధాని అంశం కీలకంగా మారింది. రాజధాని నిర్మాణం కోసం భారీగా భూములను సేకరించారు. 33వేల ఎకారాల భూమిని తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో సేకరించారు.ఇది రికార్డ్ గా అప్పటి ప్రభుత్వం ప్రకటించింది కూడా.అయితే భూముల సేకరణలో అవకతవకలు జరిగాయని, అవసరం లేకపోయినా భూములు సేకరించారంటూ, 2019 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేసింది.ఈ వ్యవహారం పై నిజా నిజాలను వెలికి తీసేందుకు ప్రత్యేకంగా సిట్ టీం ను ఏర్పాటు చేయాలని భావించింది. దీని పై తెలుగు దేశం పార్టి అభ్యంతరం తెలిపింది. సిట్ ఏర్పాటు కక్ష సాధింపుచర్యల్లో భాగంగానే జరుగుతుందంటూ,హై కోర్ట్ ను ఆశ్రయిచింది. దీని పై తగ్గేదే లేదంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కూడ హై కోర్ట్ తీర్పు ను సుప్రీంలో సవాల్ చేసింది.తాజాగా సుప్రీం విచారణ చేపట్టి ,సిట్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వటంతో పాటుగా,హై కోర్ట్ విధించిన స్టేను ఎత్తి వేసింది.గత తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో జరిగిన పాలనాపరమయిన అంశాలు, తీసుకున్ననిర్ణయాలు,చేసిన అభివృద్ధి పై విచారణ చేసి రిపోర్ట్ ను ప్రభుత్వానికి అందించాలని ఆదేశిస్తూ,వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. దీని పై రాజకీయ దుమారం చెలరేగింది. తెలగు దేశం ప్రభుత్వ హయాంలో రాజాదాని భూమలు మెదలుగొని, ఐటీ పరిశ్రమల ఏర్పాటు, స్కిల్ డవలప్

మెంట్ స్కాం వంటి అంశాల పై సిట్ విచారణ చేయించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భావించింది. పూర్తి స్దాయిలో విచారణ జరిపి, లోపాలు వెలుగు లోకి తీసుకువచ్చే బాధ్యతలను సిట్ కు అప్పగించాలని ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం భావించటంతో, తెలుగు దేశం హై కోర్ట్ లో పిటీషన్ ను దాఖలు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో కక్ష సాధింపులకు పాల్పడే చర్యలే ఎక్కువ ఉన్నాయని తెలుగు దేశం వాదించటంతో వ్యవహారం సుప్రీం వరకు వెళ్లింది.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో కొన్ని వ్యవహారాలు కు సంబంధించి కోర్ట్ కేస్ లు ఉన్నాయి. రాజధాని అంశం....వివేకా హత్య కేసు, మార్గదర్శి ఇలా రకరకాలు గా సంచనాల కేసులు విచారణలో ఉన్నాయి.ఇలాంటి సమయంలో గత ప్రభుత్వ నిర్ణయాలపై హై కోర్ట్ స్టే ను , సుప్రీం కోర్ట్ ఎత్తివెయ్యడం తో ప్రభుత్వం ఏమి చేస్తుంది అనేది ఆసక్తి గా మారింది.

## ఎమ్మెల్యే భవానికి పరామర్శ

రాజమహేంద్రవరం జగన్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అన్యాయాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టి అన్యాయంగా కేసులు బనయిస్తున్నారని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు... మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసులను సిఐడి పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిను కలిసి వారి అరెస్టులను ఖండించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి వెంకట శివరామ రాజు, మాజీ ఎంపీ తోట సీతామహాలక్ష్మి, తణుకు మాజీ ఎమ్మెల్యే అరుమిల్లి రాధాకృష్ణ, మాజీ మంత్రి జవహర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులును వేధింపులు గురి చేస్తూ అన్యాయంగా కేసులు పెడుతున్నారన్నారు... గతంలో తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర తదితరులను కూడా ఇదే విధంగా అన్యాయంగా అరెస్టు చేశారని గుర్తు చేశారు... రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆరోపించారు... కేవలం బెరించడం కోసమే కేసులు పెడుతున్నారని, పెట్టిన కేసులన్నీ నిలబడేవి కాదన్నారు... ఆదిరెడ్డి అప్పారావు అరెస్టులను వారు ఖండించారు..

## సీఎం జగన్ ఫ్లెక్సీ దగ్ధం

పిఠాపురం రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన జగనాసుర అవినీతి నేర చరిత్ర కార్యక్రమం పిఠాపురంలో టీడీపీ నేతలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ఆధ్వర్యంలో ర్యాలీగా కార్యకర్తలు బయలుదేరారు. జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలు చింపవద్దంటూ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేసారు. పోలీసులకు తెలుగుదేశం కార్యకర్తలకు తోపులాటతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## పోలీసులు అదుపులో నకిలీ మావోయిస్టులు

చింతపల్లి అల్లూరి జిల్లా జి మాడుగుల మండలంలో ముగ్గురు నకిలీ మావోయిస్టులు పోలీసులకు దొరికిపోయారు. వీరంతా జి మాడుగుల పరిధిలో ఐదుగురు వ్యక్తులు నకిలీ మావోయిస్టులుగా చాలా మనీ చేస్తూ కాంట్రాక్టర్లను గ్రామ పెద్దలను నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదే క్రమంలో ఆలగం బ్రిడ్జి కాంట్రాక్టర్ కొంతమంది సర్పంచులు ద్వారా బెదిరింపులతో కాంట్రాక్టర్ 30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్ట్ సంబంధించిన మిషన్లను కాల్చివేసి కాంట్రాక్టర్ ను చంపేస్తామని బెదిరించారు. ప్రాణ భయంతో కాంట్రాక్టర్ ఈనెల 30న ఐదు లక్షలు రూపాయలు ఇవ్వటానికి, సర్పంచ్ లువా సింగ్ మధ్యవర్తిగా పంపించాడు. నకిలీ మావోయిస్టులు దానికి తిరస్కరించి ఇస్తే 30 లక్షలు ఇవ్వాలి లేదంటే తను చంపేస్తామని బెదిరించారు. ప్రాణ భయంతో కాంట్రాక్టర్ పోలీసులను ఆశ్రయించాడు. మే ఒకటో తేదీ సాయంత్రం జి. మాడుగుల సిఐ, ఎస్ఐ అలగం బ్రిడ్జి వద్ద మాటువేసారు. అక్కడికి వచ్చిన నకిలీ మావోయిస్టుల్లో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్ఆరు. మిగతా ఇద్దరు పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోయారునిందితులను నకిలీ మావోయిస్టులని పోలీసులు నిర్ధారించారు. వారినుంచి 45000 నగదు, మూడు సింగిల్ బ్యారెల్ తుపాకీలు. మూడు మొబైల్ ఫోన్స్, మూడు ఆలివ్ గ్రీన్ దుస్తులు, ఒక తపంచా, ఒక ఎయిర్ పిస్టల్, మూడు వాకి టాకీలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

## విశాఖ ఉక్కుకోసం విపక్షాల అందోళన

ఒంగోలు ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో విశాఖ ఉక్కుకు మద్దతుగా విపక్షాలు ఆందోళనకు దిగాయి.. విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక అధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో వామపక్షాలు రాస్తారోకోను నిర్వహించారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయద్దంటూ డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ రోడ్డుపైనే భైఠాయించి ఆందోళనకు దిగటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్సులు కూడా రోడ్డుపై నిలిచి పోవటంతో ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు. దీంతో పోలీసులు వామపక్షాల నేతలను అక్కడి నుంచి పంపించి వేశారు.. ఉద్యమం మీద ప్రభుత్వం పోలీసులను ప్రయోగించటం సరైనది కాదని వామపక్షాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కుపై కేంద్రం దిగి వచ్చే వరకూ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ ను తలపిస్తున్న వివేక కేసు

కడప, మే 3, సస్పెన్స్ నవలలు, సస్పెన్స్ సినిమాలకు కాలం చెల్లిపోయింది. ఇప్పుడంతా పొలిటికల్ సస్పెన్స్ నడుస్తోంది. కడప జిల్లా వాసులు ఆసక్తిగా చర్చించుకుంటున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్ లో ప్రధాన సూత్రధారి వైఎస్ అవినాష్ రెడ్డి. కడప పార్లమెంట్ మెంబర్ అయిన అవినాష్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలలో పెద్దగా ప్రజలకు కనిపించింది లేదు.2019 మార్చి 15వ తేదీన జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య తరవాత పరిణామాలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గడిచిన రెండు నెలలుగా మీడియాలో అంతా అవినాష్ పైనే చర్చ జరిగింది. వారం రోజులుగా ఆచ్చ తగ్గుముఖం పట్టి ఇప్పుడు దాదాపు అదృశ్యమైంది. దీంతో కాస్త ఊపిరి పీల్చుకున్న అవినాష్ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నారు. నియోజకవర్గంలొగడనగడపకు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఇది ఒక వైపు నడుస్తుంటే.. మరో వైపు సీబీఐ అధికారులు అవినాష్ వెంట నీడలా అనుసరిస్తున్నారు. అవినాష్ పర్యటనల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెంటాడుతున్నారు. ఢిల్లీ, హైదరాబాద్ నుండి వచ్చిన సీబీఐ బృందం ఏ క్షణంలోనైనా అవినాష్ రెడ్డిని అరెస్టు చేయవచ్చున్న వదంతులు కడపలో జోరుగా షికారు చేస్తున్నాయి. కడప సెంట్రల్ జైలు గెస్ట్ హౌస్ లో మకాం వేసి ఉన్న సీబీఐ బృందం ఓవరితోనూ మాట్లాడటం లేదు. సీబీఐ మౌనం వెనుక వ్యూహం ఏమిటో అర్థం కాక స్థానిక వైసీపీ శ్రేణులు అయోమయంలో పడిపోయాయి. అయితే సీబీఐ వేచి చూసే ధోరణి అవలంబిస్తోందని కొందరు బాహాటంగానే చెబుతున్నారు.వివేకా హత్య కేసు తమను ఇంత ఇబ్బంది పెట్టదని తొలుత వైసీపీ భావించినా, సీబీఐ, ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలతో అన్ని ముందు జాగ్రత్తలూ తీసుకోవాల్సి వచ్చింది. మైసూరు నుంచి విజయ్ కుమార్ గురూజీని, గుజరాత్ నుంచి పరిమళ్ నత్వానీని వైసీపీ అధిష్ఠానం రంగంలోకి దింపింది. ఆంధ్రప్రదేశ్ లోని పెద్ద పారిశ్రామిక వేత్తల సమూహం విజయ్ కుమార్ గురూజీని పనిలో పెట్టగా, బీజేపీ అధినాయకత్వం పరిమళ్ నత్వానీని రంగంలోకి దించింది.రాజ్యసభకు పంపించిన వైసీపీని పరిమళ్ నత్వాని సరైన సమయంలో ఆదుకున్నాడని కడప వాసులు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఏప్రిల్ 30లోగా అవినాష్ అరెస్టు ఖాయమని పందాలు కాసి ఔత్సాహికులు కొందరు జేబులు ఖాళీ చేసుకున్నారని తెలుస్తోంది.

వివేకా హత్య కేసులో ఒకే రోజు 18 మందికి నోటీసులిచ్చి హడావుడి చేసిన సీబీఐ ఎందుకు వేచి చూస్తోందో ఎవరికీ అంతుబట్టడం లేదు. అరెస్టు చేయాలనుకుని కోర్టు ఆదేశాలతో వెనక్కు తగ్గిన సీబీఔ ఇంకా కడపలోనే ఎ:దుకు మకాం పెట్టిందో అనేది మరో సస్పెన్స్.తనను అరెస్టు చేస్తే ఆందోళనలకు దిగవద్దంటూ అభిమానులకు సంకేతాలిచ్చిన అవినాష్, ఇప్పుడు అదేమీ పట్టనట్టు పార్టీ కార్యక్రమాల్లో మునిగిపోయారు. ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ పర్యటనతో వివేకా హత్య కేసు పరిశోధనలో కీలక మార్పులు జరిగాయనీ, వివేకా హత్య కేసు కూడా మిగిలిన కేసుల్లా నత్తనడకలా సాగబోతోందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కానీ భాస్కరరెడ్డి అరెస్టు జరిగినంత పకడ్బందీగా అవినాష్ అరెస్టు కూడా జరగబోతోందని కడపలో కొందరు చెవులు కొరుక్కుంటున్నారు.

## లంచం అడిగారని రైతు దీక్ష

ఒంగోలుపొలం ఆన్లైన్ చేయాలంటే డబ్బులు ఇవ్వాలంటూ రెవిన్యూ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారంటూ ప్రకాశం జిల్లా కురిచేడు తహాసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ రైతు నిరసన దీక్ష చేపట్టాడు....కార్యాలయం చుట్టూ తన కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని రైతు కంభంపాటి దేవసాయం కన్నీటి పర్యంతమయ్యాడు... తమ పొలం ఆన్లైన్ చేయాలంటే డబ్బులు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు డిమాండ్ చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.తనకు న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట పడుకుని నిరసన తెలిపాడు..

## బీటీ యూనిర్సిటీగా పట్ల హర్షం


మదనపల్లె డాక్టర్ అనీబిసెంట్ కళాశాల యూనివర్సిటీగా రూపాంతరం చెందదడం, . పూర్వ విద్యార్థులుగా ఎంతో సంతోషంగా ఉందని బిటి కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ప్రెస్క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిటి కళాశాల పూర్వ విద్యార్థులు అసోసియేషన్ అధ్యక్షులు మార్పురి శశిధర్ నాయుడు, గౌరవ అధ్యక్షులు మార్పురి సుధాకర్ నాయుడు, సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ వేణు గోపాల్, కమిటీ సభ్యులు ఉదయ్ కుమార్, గంగారపు రామదాస్ చౌదరి, బోర్వెల్ సుధాకర్, రాజ్ భవన్ రాజా, నారాయణ, జయనారాయణ రెడ్డి, యు. రెడ్డి సుబ్రమణ్యం పాల్గొన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన బిటి కళాశాలను యూనివర్శిటీగా మార్చడానికి ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా వుందని అన్నారు. సహకరించిన ఎంపి, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు

# కర్ణాటక సంగీత రారాజు త్యాగరాజు

**-త్యాగరాజ స్వామి 24000 కృతులు, కీర్తనలను రచించి రామార్పణం చేసిన గొప్ప వాగ్గేయకారుడు**

**-నేడు ఆయన జయంతి**

త్యాగరాజు కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరు. త్యాగయ్య, త్యాగబ్రహ్మ అనే పేర్లతో కూడా ప్రసిద్ధుడు. నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడు. ఆయన కీర్తనలు శ్రీరాముని పై అతనికిగల విశేష భక్తిని, వేదాలపై, ఉపనిషత్తులపై అతనుకున్న జ్ఞానాన్ని తెలియపరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి.ఇతను కర్ణాటక సంగీత త్రయంలో మరో ఇద్దరైన శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులకు సమకాలికుడు కూడా. వీరు ముగ్గురూ తమిళనాడులోని, తంజావూరు జిల్లా, తిరువారూరుకు సంబంధించిన వారే. తమిళదేశంలో పుట్టి పెరిగినా వారి గానం ఎక్కువగా తెలుగు, సంస్కృతాల్లోనే సాగింది.రామభక్తులైన శ్రీ త్యాగరాజులవారు 1767 మే 4న రామబ్రహ్మం, సీతమ్మ దంపతులకు 3 వ సంతానంగా తంజావూరు జిల్లాలోని తిరువారూరులో జన్మించారు. వీరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా, కంభం మండలంలోని కాకర్ల గ్రామానికి చెందినవారు. వారు తమిళనాడుకు వలసి వెళ్ళి తిరువారూరు లో స్థిరపడ్డారు. వారికి రామభక్తి , సంగీతం స్వతహాగా తల్లితండ్రులనుండి వచ్చాయి.తల్లి సీతమ్మ ప్రతిరోజు చేసే రామపంచాయతన పూజలో త్యాగరాజుల వారు పురందర దాస, రామదాస, అన్నమయ్య, నారాయణతీర్థ, జయదేవుల సంకీర్తనలను పాడేవారు. సంస్కృతము, తెలుగు, ఇతర శాస్త్రాలను తండ్రి వద్ద అభ్యసించారు. రామాయణ మహాభారతాలను ఆపోశన పట్టారు. 13 యేండ్ల చిరు ప్రాయంలో 'నమో నమో రాఘవాయ ' అనే కీర్తనను స్వరపరిచి ఇంటి గోడమీద రాశారు. ఇదే వారి మొదటి సంకీర్తన. త్యాగరాజుకి సంగీతం మీద వున్న శ్రద్ధను గమనించిన తండ్రి, శొంఠి వెంకట రమణయ్య గారి వద్ద సంగీతాభ్యాసానికి చేర్చారు. 'ఇంతింతై వటుడింతై' అన్నట్టు వారి సంగీత సముపార్జన దినదిన ప్రవర్ధమానమయింది. శ్రీ రామకృష్ణానంద స్వామివారు వారికి రామతారక మంత్రాన్ని ప్రసాదించారు. 96 కోట్ల రామనామ జపాన్ని త్యాగరాజ స్వామి పూర్తి చేశారు. నారదులవారు కలలో సాక్షాత్కరించగా నారద పంచరత్నాలను రచించారు.ఐహిక సుఖాలపై త్యాగరాజుల వారికి ఏ మాత్రం మక్కువ ఉండేది కాదు. నిరంతరం రామసంకీర్తనామృతంలో మునిగి తేలేవారాయన. త్యాగరాజులోని బాల మేధావిని గుర్తించి వారి గురువుగారు తంజావూరు రాజుగారికి చెప్పగా, రాజు సంతోషించి అనేక ధన, కనక, వస్తు వాహనాది లాంఛనాలతో సభకు ఆహ్వానించాడు.కాని త్యాగరాజు నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సుఖమా అనే సంకీర్తనను పాడి రాజు పంపిన కానుకలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. ఈ చర్యకు ఆగ్రహించిన అతని అన్నయ్యగారు జపేశుడు త్యాగరాజు నిత్యం పూజించుకొనే శ్రీ రామ పట్టాభిషేక విగ్రహాలను కావేరి నదిలో విసిరి వేశాడు. శ్రీ రామ వియోగ బాధను తట్టుకోలేని త్యాగరాజు శోకించి, దుఖించి ఆర్త హృదయుడయ్యాడు.కంచీపురానికి చెందిన ఉపనిషద్ బ్రహ్మేంద్రస్వామి వారి ఆదేశానుసారం తీర్థయాత్రలకు తరలి వెళ్ళారు. తిరుపతి, షోలింగపట్నం, నాగపట్నం, వలాజిపేట, శ్రీరంగం వంటి అనేక



పుణ్యక్షేత్రాలను, తీర్థాలను దర్శించి ఆయా పుణ్యక్షేత్రాలలోని మూలవిరాట్లపై భక్తిపారవశ్యం లో ఆసువుగా అనేక కీర్తనలను పాడారు. ఆ పరంపరలో లాల్గుడి పంచరత్నాలు, కోవూరు పంచరత్నాలు, తిరువత్తియార్ పంచరత్నాలు లాంటి గుచ్ఛకృతులు కూడా చేశారు. వారు రచనలను ఎప్పుడూ గ్రంధీకరించలేదు. వారి శిష్యులు వారు పాడుతూండగా వాటిని వ్రాసేవారు.వారికి ఒకనాడు కలలో రాములవారు సాక్షాత్కారమై విగ్రహాల జాడ తెలియజేశారు. ఆ విగ్రహాలను కనుగొని "కనుగొంటిని శ్రీరాముని నేడు" అని భక్తిపారవశ్యంలో ఓలలాడాడు. జానెడు పొట్టనింపుకోవడానికి ధనాపేక్ష యేల అని ఊంఛవృత్తిని స్వీకరించాడు.త్యాగరాజస్వామి కృతులలో సంగతులను వేయడం, నెరవు పద్ధతిలో కృతులను స్వరపరచడం లాంటి కొత్త ఒరవడులను సంగీత లోకానికి పరిచయం చేశారు. వారి రచనలు పండితపామర జనరంజకంగా సాగాయి. సంగీతాభ్యాసం చేసేవారి స్థాయికి తగినట్లుగా వారు రచనలు చేశారు. కొంతమేరకు సంగీత పరిజ్ఞానం వచ్చిన వారు నేర్చుకోవడానికి వీలుగా 'దివ్య నామ కీర్తనలు' , 'ఉత్సవ సంప్రదాయ కీర్తనలు' చేయగా,కొంత ప్రావీణ్యం సంపాదించిన వారికి తగ్గట్టుగా క్లిష్ట సంగతులతో కూడిన కృతులను చేశారు. దాదాపు 212 రాగాలలో వారి రచనలు సాగాయి. ఘన రాగాలలో చేసిన పంచరత్న కీర్తనలు విశ్వవిఖ్యాతం అయ్యాయి. నౌకాచరితం, ప్రహ్లాద చరిత్ర అనే రెండు గేయ నాటకాలను కూడా చేశారు.త్యాగరాజ స్వామిని వాల్మీకి అవతారంగా భావిస్తారు. వాల్మీకి 24000 శ్లోకాలతో రామాయణం రాస్తే, త్యాగరాజ స్వామి 24000 కృతులు, కీర్తనలను రచించి రామార్పణం చేశారు. అవతార పురుషుడైన శ్రీ త్యాగరాజ స్వామి జనవరి 6 ,1847 న తిరువయ్యారు లో దివ్య సమాధి చెందారు. రామ సంకీర్తనామృతంలో సాగిన ఆ మహా పురుషుని 80 ఏళ్ళ ఆధ్యాత్మిక జీవనం భావితరాల భారతీయులందరికీ ఆదర్శప్రాయం.

# వివేకా కేసు రంగన్నకు అస్వస్థత


కడప, మే 3, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్ మెన్ రంగన్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పులివెందులలో చికిత్స పొందుతున్న అతడిని వెంటనే తిరుపతిలోని స్విమ్స్ కు తరలించారు. వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజు అక్కడే ఉన్న వాచ్‌మెన్ రంగన్న.. ఎర్ర గంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకాను హత్య చేశారని కోర్టు ఇచ్చిన 164 స్టేట్ మెంట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. వయసు రీత్యా పలు అనారోగ్య సమస్యలు రావడంతో వాచ్ మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి దెబ్బతింది. ఇంట్లో ఉన్నప్పుడు ఆరోగ్యం విషమించడంతో ఆయన ఇంటి వద్దే ఉన్న సెక్యూరిటీ పోలీసులు, కుటుంబసభ్యులు మంగళవారం పులివెందుల ప్రభుత్వ ఏరియా దవాఖానాకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుండి తిరుపతిలోని స్విమ్స్ కు తీసుకెళ్లాలన్న వైద్యుల సూచన మేరకు అంబులెన్స్ లో రంగన్నను తిరుపతికి తరలించారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు వివేకా పర్సనల్ అసిస్టెంట్ కృష్ణా రెడ్డిని మంగళవారం ప్రశ్నించారు. హత్యకు ముందు వివేకా రాసిన లేఖను కృష్ణా రెడ్డి దాచిపెట్టిన విషయం తెలిసిందే. అధికారులు ఆ విషయంపైనే ఎక్కువగా ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. పగలు 3 గంటలకు కోఠిలోని సీబీఐ ఆఫీస్ కు వచ్చిన పీఏ కృష్ణారెడ్డిని 5 గంటలకు పైగా ప్రశ్నించారు. హత్య జరిగిన ప్రాంతంలో లభించిన కీలక ఆధారమైన ఆ లెటర్ ను ఎందుకు దాయాల్సి వచ్చిందో, అలా దాయమని ఎవరు చెప్పారో చెప్పాంటూ కృష్ణా రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. ఆ లెటర్ ను మొదట ఎవరు గుర్తించారు, ఆ లెటర్ గురించి మీకెలా తెలిసింది, తర్వాత దాన్ని ఎక్కడ దాచి పెట్టారు, మీ వద్ద లెటర్ ఉన్నట్లు ఇంకా ఎవరితో అయినా చెప్పారా, లెటర్ ను పోలీసులకు ఎన్ని గంటల తర్వాత అప్పగించారు, అప్పటి వరకు లెటర్ ను దాయాల్సిన అవసరం ఏంటి అంటూ అనేక ప్రశ్నలను సీబీఐ అధికారులు సంధించినట్లు తెలుస్తోంది. అయితే అధికారుల ప్రశ్నలకు పీఏ కృష్ణారెడ్డి ముక్తసరిగా సమాధానాలు ఇచ్చినట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

## శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఘన మద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి వారి రజతోత్సవ కళ్యాణ మహోత్సవం



నంద్యాల మా ప్రతినిధి మే 3 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో తెలుగు పేటలో శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం లో భాగంగా బుధవారం నాడు మొదటి రోజు భక్తులు స్వామి, అమ్మ వారి జలాభిషేకం కొరకు ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి ఊరేగింపు గా జలం తీసుకుని తదుపరి స్వామి, అమ్మ వార్ల కు జలాభిషేకం, పంచామృత అభిషేకం, స్నపన తిరుమంజనం నిర్వహించడం జరిగింది. అభిషేకం తదనంతరం నైవేద్యం సమర్పించి, మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .

## అర్ధరాత్రి వేళ అడిషనల్ ఎస్పీ అకస్మిక తనిఖీలు



నంద్యాల మా ప్రతినిధి మే 3 విభారె న్యూస్ :-. .నంద్యాల పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నైట్ బీట్లు జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ. ముఖ్యంగా గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పద వ్యక్తులను చెక్ చేయాలని ఎలాంటి దొంగతనాలు జరగకుండా రాత్రి గస్తిని పటిష్టం చేయాలని ప్రతి సెక్టార్ కు సంబంధించిన అధికారులు నైట్ బీట్ లను చెక్ చేయాలి అని అంతేకాక కమాండ్ కంట్రోల్ నుండి గస్తీ నిర్వహించే వారిని కంట్రోల్ రూమ్ వారు అప్రమత్తం చేస్తూ ఉండాలని ప్రతి గంటకు ఒకసారి వారి యొక్క లొకేషన్ వివరాలు నమోదు చేసుకోవాలని కంట్రోల్ రూమ్ అధికారులకు తెలియజేశారు. మరియు గస్తీ నిర్వహించే కానిస్టేబుల్ లకు అనుమానమాస్పద వ్యక్తులను చెక్ చేసి వీలైతే వారి యొక్క వేలిముద్రలు సేకరించాలని గస్తీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గస్తీ కేటాయించిన ప్రాంతాలలో ఉన్న నేరచరిత్ర గల వారిని చెక్ చేస్తూ ఉండాలని వారి యొక్క కదలికలను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ ,బాలాజీ కాంప్లెక్స్ ,ఆత్మకూరు బస్టాండ్, అమ్మవారి శాల,ఎన్జీవోస్ కాలనీ సాయిబాబా నగర్, రైల్వే స్టేషన్ మూలసాగరం, ఎమ్ ఎస్ . నగర్, బొమ్మల సత్రం మొదలగు ప్రాంతాలలో పర్యటించి నైట్ బీట్లను చెక్ చేసి వారికి కొన్ని సలహాలు సూచనలు చేశారు . అంతేకాక నంద్యాల పట్టణంలో నేర చరిత్ర కలవారి ఇంటి వద్దకు వెళ్లి వారిని చెక్ చేయడం జరిగింది, మరియు జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్లో గస్తీ నిర్వహిస్తున్న అధికారులతో వి హెచ్ ఎఫ్ . సెట్ ద్వారా మాట్లాడి అక్కడ సబ్ డివిజన్లో నైట్ బీట్లకు సంబంధించిన సమాచారం కనుక్కొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకొని ప్రతి నైట్ బీటును సంబంధిత అధికారులు చెక్ చేయాలని ఆదేశించారు.

## ముల్లాన్ పేటలో 15 లక్షలతో సీసీ రోడ్డు

నంద్యాల మా ప్రతినిధి మే 3 విభారె న్యూస్ :-. నంద్యాల పట్టణంలోని 10 వ వార్డు ముల్లాన్ పెట లో 15 లక్షల రూపాయలతో నూతనంగా



నిర్మించిన సిసి రోడ్డును బుధవారం నాడు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మస్జిద్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ డీఈలు మదు కుమార్. జయ భారతి రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి , వైసిపి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వైసిపి నాయకులు పాల్గొన్నారు. నంద్యాల నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో గ్రామ గ్రామన వాడవాడలా అభివృద్ధి జరుగుతుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు జరగడం లేదని అనడం ఎంతవరకు సమంజసమని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రశ్నించారు.

## మూడు నెలలుగా జీతాలు సక్రమంగా అందడం లేదు

**ఎపి జి డబ్ల్యు ఎస్ ఇ డబ్ల్యు ఓ ఆధ్వర్యంలో వినతి పత్రం**

నంద్యాల మా ప్రతినిధి మే 3 విభారె న్యూస్ :- బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయం లో నంద్యాల మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ వెంకట దాస్ కు సచివాలయ



సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మాకు మూడు నెలలుగా జీతాలు సక్రమంగా ఖాతాల్లో జమ కావడం లేదని అన్నారు. అలాగే రెండో బ్యాచ్ సచివాలయం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంస్థ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నంద్యాల మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ వెంకట దాస్ కు అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తోంది




**నంద్యాల జిల్లా సీపీఐ నాయకుల ఆరోపణలు**

నంద్యాల మా ప్రతినిధి మే 3 విభారె న్యూస్ :- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపాలని 10 వామ పక్ష పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యం రాష్ట్రవ్యాప్తంగా నిరసన లు. ఆందోళనలు. శాంతియుతంగా నిర్వ హిస్తుంటే నంద్యాల జిల్లాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు ను ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ సుంకయ్య. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి. కే రాధాకృష్ణులతోపాటు జిల్లాలో వివిధ ప్రాంతాలలో ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్స్టేషన్లకు తరలించడం దుర్మార్గమని వెంటనే వారిని విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నాడు నంద్యాల పట్టణంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ. ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు సంవత్సరం రోజు లపాటు నుండి నిరాహార దీక్షలు తో పాటు ఆందోళన నిర్వహిస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోక పోవడం విచారకరమని అన్నారు .కేంద్రంలోని బిజెపి మంత్రులు రాష్ట్రానికి వచ్చినప్పుడు విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు అని చెప్తూ మరొక పక్క కేంద్రంలోని మరొక మంత్రి విశాఖ ఉక్కును అమ్మడం ఆపేది లేదని చెప్పడం బిజెపి కేంద్ర మంత్రులు రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు. అరెస్టు చేసిన జిల్లావ్యాప్తంగా సిపిఐ ప్రజాసంఘాల నాయకులు బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ సత్కారం

నంద్యాల మా ప్రతినిధి మే 3 విభారె న్యూస్ :-నంద్యాలలో వైద్య కళాశాల రావడం కోసం విశేష కృషి చేసిన నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని నంద్యాల ఐఎంఏ వైద్యులు అభినందించి ఘనంగా సత్కరించారు. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో ప్రభుత్వ వైద్య కళాశాల పట్టణానికి,సమీప ఇతర నియోజకవర్గ ప్రజలకు అనువైన స్థలంలో ఏర్పాటుకు అనేక అవరోధాలు అధిగమించి,ఈ సంవత్సరం నేషనల్ మెడికల్ కమిషన్ 150 సీట్లు కేటాయించడం కోసం పట్టుదలతో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేసిన కృషి ప్రశంసనీయం



అన్నారు. వైద్య కళాశాల ఏర్పాటుతో స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉన్నత ప్రమాణాలతో ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, ఇది పేద ప్రజలకు గొప్ప వరంగా నిలుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలకు వైద్య కళాశాల కేటాయించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మరియు వైద్య శాఖ మంత్రి విడదల రజని సహకారంతో వైద్య కళాశాలను,అనుబంధ ఆసుపత్రిని అత్యాధునికంగా రూపుదిద్దుతామని తద్వారా ఉన్నత స్థాయి వైద్య సేవలు నంద్యాల ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. తన కృషిని అభినందించిన నంద్యాల వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ తో పాటు నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జఫరుల్లా,డాక్టర్ చంద్రశేఖర్,కోశాధికారి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వినోద్ కుమార్,ప్రముఖ వైద్యులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రాకేష్ రెడ్డి,డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి,డాక్టర్ లక్ష్మయ్య,డాక్టర్ ఉపేంద్ర నాథ్ రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నర్మదా,డాక్టర్ మాధవి,ఐఎంఏ రాష్ట్ర మిషన్ పింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ సౌజన్య,నంద్యాల మిషన్ పింక్ శాఖ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి,కార్యదర్శి డాక్టర్ అరుణకుమారి పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కొత్తగా నూతన బస్సులు ఏర్పాటు

**ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి**

బద్వేల్ ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లను అధునాతనమైన సౌకర్యాలతో పునరుద్ధరిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని ఆంధ్ర ప్రదేశ్ ఆర్టిసి చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు ప్రయాణికుల యొక్క రవాణా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా 2700 నూతన బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు మంగళవారం నాడు బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల బస్టాండ్ ను మొదటగా పరిశీలించి అక్కడ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు అనంతరం బద్వేల్ ఏపీఎస్ఆర్టీసీ డిపో పరిధిలోని సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా లకు ఆర్టీసీ అధికారులు స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా ఆర్టీసీలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది ముఖ్యంగా ఆర్టిసి బస్టాండ్ పైబడి కొన్ని వీధుల నుంచి వస్తున్న మురుగునీరు బస్టాండ్ ద్వారా పంపితే డ్రైనేజీ వ్యవస్థకు అన్ని రకాల అనుకూలంగా ఉంటుందని ఈ విషయంపై గతంలో ఆర్టీసీ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆ సమస్యకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పరిష్కారానికి నోచుకోలేదని ఈ సమస్యపై వీలున్నంత త్వరలో పరిష్కారం చూపాలని ఆర్టీసీ చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని కాలువ నిర్మాణానికి అన్ని రకాల సహకరిస్తామని జరిగింది అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద దాదాపు 100 మంది వివిధ రూములను జీవనం కొనసాగిస్తున్నారని అలాంటివారు గతంలో ఆర్డిఓ అకౌంట్ పేరుమీద ఒక కోటి 15 లక్షల రూపాయలు రూముల కొరకు జమ చేయడం జరిగిందని ఈ విషయంపై జాప్యం జరుగుతున్నదని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై త్వరలో మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేసి అర్హులైన రూముదారులందరికీ న్యాయం చేస్తామని చైర్మన్ మల్లికార్జున రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ బస్టాండును పి పి బి ప్రజల ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా నివేదికల సిద్ధం చేసి బస్టాండును ఆధునీకరించి భవిష్యత్తులో అన్ని రకాల ఆర్టీసీకి ఆదాయం పెంచే మార్గంలో నిర్ణయం తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు ఆర్టీసీ పరిధిలోని కార్మిక సమస్యలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని భవిష్యత్తులో కూడా వైయస్సార్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కార్మికుల పక్షాన ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు పనిచేస్తుందని నేడు ప్రజా రవాణా ఉద్యోగులుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు అనంతరం గ్యారేజీ ఆర్టీసీ బస్టాండ్ తదితర పరిసరాలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలోని కార్మిక సంఘాల నాయకులు స్థానికులు కొన్ని విషయాలను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది ముఖ్యంగా విజయవాడకు ఓ బస్సు సర్వీసులు పునరుద్ధించాలని అలాగే పెంచలకోనకు ఒక బస్సును పునరుద్ధరించాలని పేర్కొనగా త్వరలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆర్టిసి ఈడి గోపీనాథరెడ్డి ఆర్ఎం గోపాల్ రెడ్డి చైర్మన్ సింగసాని గురు మోహన్ మునిసిపల్ చైర్మన్ వాకముల రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ గోపాలస్వామి గిద్దలూరు పరిశీలకులు గానుగపెంట శ్రీనివాసులు సివిల్ సప్లయర్స్ రాష్ట్ర డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి భర్త శ్రీరాములు మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రమణారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటసుబ్బయ్య ఎస్టిఐ నాయక్ మున్సిపల్ కౌన్సిలర్లు సత్యనారాయణ రాగిమాను రవితేజ తదితర వైయస్సార్ పార్టీ నాయకులు షఫీ నారాయణ సింగ సాని శివయ్య తదితర ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఏఐవైఎఫ్ 64 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కర్నూలు, మే 3విభారె న్యూస్ : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 64 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు ముందుగా ఏఐవైఎఫ్ పథకాన్ని రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల పైన మూఢవిశ్వాసాల పైన సంఘటిత శక్తిగా ఏర్పడేందుకు దేశవ్యాప్తంగా యువతకు ఒక సంఘం ఉండాలని లక్ష్యంతో 1953 ఏప్రిల్ 28 నుండి మే 3 తేదీ ఢిల్లీ మహానగరంలో దేశ నలుమూలల నుండి వచ్చిన 250 మంది ప్రతినిధులతో సమావేశం నిరుద్యోగ సమస్యల పైన చర్చించి శాంతి అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజమే లక్ష్యంగా మే 3 తేదీన అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గా ఆవిర్భవించి అనేక ఉద్యమాలు నిర్వహించిందని ముఖ్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు ఉండాలని వర్గ విభజనలు అంతం కావాలని లక్ష్యంగా అందరికీ మెరుగైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలకు సారథ్యం వహించి విజయం సాధించింది అన్నారు 21 నిండినవారికి ఓటు హక్కు ఉంటే దానిని 18 సంవత్సరాలకు తగ్గించాలని దేశవ్యాప్తంగా ఆందోళన చేసి విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు నేడు ఆంధ్ర రాష్ట్రానికి తలమానికమైన విశాఖ హుక్కు సాధించడంలో ఏఐవైఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని ఏఐవైఎఫ్ కార్యకర్తల బలిదానంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ను సాధించుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు ఆ ఉద్యమ స్ఫూర్తితో నేడు ఏఐవైఎఫ్ కార్యకర్తలందరూ యువతలో చైతన్యం రగిలించి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారుఅనంతరం కేక్ కట్ చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు చంద్రశేఖర్లు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ గత 64 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేసి సఫలీకృతమైందని అయితే దురదృష్టవశాత్తు నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ఎన్నో ఉద్యమాలు చేసే సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకోవడం కోసం ఉద్యమాలు చేపట్టవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందారు 2014 ఎన్నికల ముందు నరేంద్ర మోడీ తాను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తీర అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగ కల్పనలకు నోటిఫికేషన్ ఇవ్వకపోగా లాభాల బాటలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పుతో ఉన్న ఉద్యోగాలనే ఊడగోడుతో యువతకు ఉపాధి లేకుండా చేయడమే కాకుండా యువతలో ఆలోచన శక్తిని సన్నగిల్లే విధంగా యువతలో మతం అనే మత్తులో తన్నుకు చచ్చే విధంగా బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ యువతను పెడదారి పట్టించడమే కాకుండా భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని యువతకు విద్యార్థులకు దూరం చేస్తుందని వారు మండిపడ్డారు అయితే దేశంలోని యువత బిజెపి ప్రభుత్వం మత విధానాలను నిశితంగా గమనిస్తున్నారని బిజెపి మత విధానాలకు వ్యతిరేకంగా యువతకు , ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ధ్యేయంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏ విధంగా ఉద్యమాలు చేపట్టాము అదే ఉద్యమస్ఫూర్తితో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని యువతకు మెరుగైన వైద్యం ఉపాధి లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం మెడలు వంచి ఉపాధి హక్కు సాధించుకుంటామని పేర్కొన్నారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం తన అంటే తందాన అంటుంది తప్ప యువతకు అవసరమైన ఉపాధి వైద్యం గురించి ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అందుకు నిదర్శనం తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క సంవత్సరం కూడా ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వకుండా యువతను మోసం చేయడమే కాకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ మెప్పుకోసం పోర్టులో, విమానాశ్రయాలు , విశాఖ ఉక్కు ,వంటి వాటి ప్రైవేటీకరణకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం దారుణం అన్నారు కావున ఏఐవైఎఫ్ 64 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపడం కోసం ఉద్యమాలు చేయడమే కాకుండా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం మెరుగైన ఉచిత వైద్యం కోసం




భగత్ సింగ్ వంటి స్వాతంత్ర ఉద్యమ నాయకుల స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కంకణబద్ధులైతున్నామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి రామంజి , ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు

బాబయ్య, నగర నాయకులు చిన్న, కాసిం, చంద్రుడు, హుస్సేన్ సాహెబ్, రామచంద్రుడు, శ్రీకాంత్, అశోక్, నబి సాహెబ్, చరణ్, శంకర్, కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, నగర కార్యదర్శి మునిస్వామి, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం శ్రీకాంత్ నాగేంద్ర ఆనందు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190